జమీన్ రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపాదకుడు: నెల్లూరు డోలేంద్రప్రసాద్

Regd. No. H. NL. 13

సంపుటి: 58 సంచిక: 18

స్థాపితం: 1930

1-5-1987

శుక్రవారం

12 పేజీలు రూపాయి

పిసిసిపీఠంలో ప్రస్తుతానికి మార్పులేనట్లే!

రాష్ట్ర కాంగ్రెసులో ప్రస్తుతానికి మార్పులు లేనట్లే! కనీసం కొత్త రాష్ట్రపతి ఎన్నిక జరిగేవరకు అంటే వచ్చే జూలై నెలాఖరు వరకు పి.సి.సి. అధ్యక్ష పదవిలో మార్పు వుండకపోవచ్చు. శ్రీ జలగం వెంగళరావు కేంద్రమంత్రి పదవితోపాటు పి.సి.సి. అధ్యక్ష పదవినికూడ నిర్వ

మా హైదరాబాదు విలేఖరి

హిస్తారని ఢిల్లీ వార్తలు తెలుపుతున్నాయి. ఢిల్లీలో జరిగిన రాజకీయ పరిణామాల కారణంగా రాష్ట్ర కాంగ్రెసు ప్రముఖులు పలువురు గతవారం ఢిల్లీకి వెళ్ళారు. మాజీ ముఖ్యమంత్రులు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డి కూడా ఎ.ఐ.సి.సి. ఆహ్వానంపై ఢిల్లీ వెళ్ళారు. శ్రీ బ్రహ్మానందరెడ్డి ఢిల్లీ వెళ్ళి రెండురోజులున్నారు. ప్రధానమంత్రిని చూసి సీనియర్ నాయకునిగా తనకు తోచిన సలహాలను ఇచ్చివచ్చారు. శ్రీ బ్రహ్మానందరెడ్డికి ఒక రాష్ట్ర గవర్నరు పదవి లభించనున్నదని చాలాకాలంగా అనుకుంటున్నారు. ఈమధ్య ఆ వార్త పత్రికలకెక్కింది. రాజీవ్‌గాంధీతో సమావేశమైన తర్వాత శ్రీ బ్రహ్మానందరెడ్డి గవర్నరు కాబోతున్న వార్తలు మళ్ళీ ప్రబలాయి. శ్రీ బ్రహ్మానందరెడ్డి మాత్రం ఈ విషయమై ఎవరికి ఏమీ చెప్పడం లేదు

శ్రీ విజయభాస్కరరెడ్డిమాత్రం ఢిల్లీలో చాలాకాలం మకాం వేశారు. కర్నూలు జిల్లా ప్రజాపరిషత్ గెలుచుకున్న తర్వాత ఆయనకు కొంతంత ధైర్యం కలిగింది. శ్రీ విజయభాస్కరరెడ్డి పైన 1983 అసెంబ్లీ ఎన్నికల తర్వాతకూడా కేంద్ర కాంగ్రెసు నాయకత్వానికి నొప్పి గురి వుండేది. రాష్ట్రంలో కాంగ్రెసు ఓడిపోయిన తర్వాతకూడా ఆయనకు కేంద్రంలో మంత్రిపదవి లభించింది. అతిగా ధైర్యానికి పోవడంవల్ల 1984 లో కర్నూలు నుండి ఓడిపోవడంతో ఆయన తెరమరుగయ్యారు. అంతటితో ఆగకుండా 1986 లో రాజ్యసభ టిక్కెట్‌కోసం పలువురు ఎం.ఎల్.ఏ.లు ఢిల్లీ వెళ్ళి అల్లరిచేయడంతో ఆయన ప్రతిష్ఠ ఢిల్లీ దృష్టిలో పడిపోయింది. అప్పటినుంచి ఆయన ఢిల్లీతో సంబంధాలు లేకుండా వుంటున్నారు. రాష్ట్ర కాంగ్రెసు శాసనసభ్యులలో ఎక్కువమంది శ్రీ విజయభాస్కరరెడ్డివైపు వున్నారు. పి.సి.సి. అధ్యక్షపదవిలో మార్పు వుంటే, అది ఈసారి శ్రీ విజయభాస్కరరెడ్డికి ఇప్పించాలని శాసనసభ్యులు చాలామందికి వుంది. ఇటీవల ఢిల్లీ వెళ్ళిన శాసనసభ్యుల మనసులో వున్న ఈ మాటను అక్కడి పెద్దలకు చెప్పలేకపోవడంతో, చెప్పకుండానే తిరిగి వచ్చేశారు. కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశాలకు ప్రత్యేకాహ్వానితునిగా ఆహ్వానం లభించడంతో ఢిల్లీ వెళ్ళిన శ్రీ విజయభాస్కరరెడ్డి ఈ అవకాశంతో పూర్వపు సత్సంబంధాలు పునరుద్ధరించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. 1988 మార్చిలో జరుగనున్న రాజ్యసభ ఎన్నికలకు పునాదిగా ఆయన ఈ ప్రయత్నాలలో వున్నారు.

ఒక పి.సి.సి. పునర్వ్యవస్థీకరణ జరిగినా, జరగకపోయినా, శ్రీ వెంగళరావు పనిచేస్తున్న తీరుమాత్రం చాలా మంది రాష్ట్ర కాంగ్రెసు నాయకులకు,

* రాష్ట్రపతి ఎన్నికవరకు ఏ మార్పులూ చేయడట రాజీవ్
* తమను పట్టించుకోవడంలేదని ఎమ్మెల్యేలకు జలగంపై ఆగ్రహం
* విజయభాస్కరరెడ్డికి మళ్లీ ఢిల్లీలో చోటుదొరికింది!

ముఖ్యంగా సీనియర్ నాయకులకు నచ్చడంలేదు. మొత్తం ఎన్నికల సమయంలో జరిగిందేదో విస్మరించినా, ఆ తర్వాతకూడా శ్రీ వెంగళరావు అంత [illegible] సహకారంకాని జరగలేదని పలువురు ఫిర్యాదుచేస్తున్నారు. ఎన్నికలు జరిగిన తర్వాత రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటుచేయడం, ఎన్నికల ఫలితాలను సమీక్షించుకోవడం, భవిష్యత్తులో పార్టీ అనుసరించవలసిన వ్యూహాన్ని ఆలోచించుకోవడం, ఓడిపోయిన మాజీ మంత్రులకు తలా ఒక బాధ్యత అప్పగిం

—మిగతా 7వ పేజీలో

స్త్రీకి ఆస్తిపై పరిమిత హక్కు సంపూర్ణ హక్కుగా సంక్రమిస్తుంది!

సుప్రీంకోర్టు తీర్పు : ఒక పరిశీలన

శ్రీ పి. వి. రమణారెడ్డి

ఒకప్పుడు న్యాయమూర్తులు న్యాయ శాస్త్రాన్ని యాంత్రిక ప్రాతిపదికన చూసేవారు. దానిని వ్యాఖ్యానించటానికి సంకోచించేవారు. కాని ఈ రోజు ఆ అభిప్రాయానికి కాలం చెల్లింది. న్యాయ నిర్ణయం ఉద్భవించినప్పుడు వ్యక్తిలో సమానహోదా, న్యాయమూర్తులు తమ వ్యక్తిత్వాన్ని శక్తితో వివరించి పూరించవలసిన సమస్యలు తమ చాతుర్యంతో పరిష్కరించవలసిన పరిస్థితిలో న్యాయమూర్తులకు న్యాయశాస్త్రాన్ని సృష్టించే అవకాశము లభిస్తుంది. వారు సమస్యను ఏ విధంగా పరిష్కరిస్తారన్న విషయము వారి జీవిత దృక్పథంపై ఆధారపడి వుంటుందని అమెరికా సుప్రీం

కొన్ని పరిస్థితులలో న్యాయశాస్త్రాన్ని సృష్టించడం జరుగుతుందనే అభిప్రాయం క్రమేపీ బలపడింది. శాసనసభలు చేసే శాసనాలు అస్తిత్వంలోనికి వచ్చిన తరువాత వాటికి లక్ష్యాలు సమకూర్చి సుందరమైన రూపాన్ని ప్రసాదించేది న్యాయస్థానాలే; ఒక్కొక్కప్పుడు పాత సమస్యకు కొత్త పరిష్కార మార్గాలు కనుక్కొనవలసి వస్తుంది. శాసనాన్ని రూపొందించిన కోర్టు న్యాయమూర్తి. న్యాయశాస్త్ర కోవిదుడు స్వర్గీయ జె. కార్డోజో ఈ విషయం స్పష్టీకరించారు.

ఉదాహరణకు కొన్ని రోజుల క్రితం హిందూ వారసత్వ చట్టములోని 14 వ సెక్షనుకు సంబంధించి సుప్రీమ్ కోర్టు యిచ్చిన తీర్పు. ఈ సెక్షను ప్రకారము పై చట్టమునకు ముందుగాని, తరువాత గాని స్త్రీకి సంక్రమించిన తన ఆధీనములో వున్న ఆస్తిలో ఆమెకు పరిపూర్ణమైన హక్కు సంక్రమిస్తుంది. చట్టానికి ముందు సంక్రమించిన ఆస్తి చట్టము అమలు లోకి వచ్చినా, తరువాత సంక్రమించిన ఆస్తి యీ సూత్రాన్ని వర్తింపజేసే రోజు స్త్రీ స్వాధీనములో వుండవలసి వుంటుంది.

ఒకానొక స్త్రీ ఈ చట్టానికి పూర్వము వారసత్వము ద్వారా తనకు సంక్రమించిన ఆస్తిని పరాధీనము చేసినది. చట్టము అమలులోకి వచ్చిన తరువాత ఆ వ్యక్తి తిరిగి ఆస్తిని ఆ స్త్రీకే స్వాధీనం చేయుటము జరిగినది. ఈ పరిస్థితిలో ఆమెకు సదరు ఆస్తిలో సంక్రమించే హక్కు ఎటువంటిది? - పరిపూర్ణమైన హక్కా, లేక పరిమితమైన హక్కా? ఈ ప్రశ్న కు జవాబే పైన పేర్కొన్న సుప్రీము కోర్టు తీర్పు!

సుప్రీముకోర్టు తీర్పుకు ముందు ఈ విషయమై హైకోర్టుల మధ్య ఏకాభిప్రాయములేదు ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా

—కొరవ 8 వ పేజీలో

పినాకినీ తీరం

"నేను మీ తలారిని"

ఏదైనా పదవి పొందినవారు ప్రజా సేవకు అదొక అవకాశమని, తాము ప్రజా సేవకులమని చెప్పుకోవడం అలవాటు. ఈ మాటలు వినివిని విసిగిపోయిన జనులకు కొందరు ఏదో నాయకులుగా ప్రజలకు సేవకులుగాదు, నేను! తలారిగా ఏపుకున్న మాట వింటుంటే ఆశ్చర్యమైన భాగోతం ఇది!

కాని రాపూరు మండలాధీశుడు శ్రీ రావుల ఇంకయ్యగౌడ్ తన పదవీ స్వీకారం చేస్తూ అన్నమాటలు నా మనసుకు హత్తుకున్నాయి. తాను ఇక తన వ్యాపార సామ్రాజ్యాలు కట్టిపెట్టి తన కాలాన్నంతా ప్రజలసేవకే వినియోగిస్తానని, తాను మండలాధిపతిని కానని గ్రామ తలారినని పేర్కొన్నారు. తలారి అనే పదాన్ని చాలామంది న్యూనతగా భావిస్తారు; కాని తలారి అంటే గ్రామ ప్రజలకు తలలోని నాలుక అని అర్థం. అంటే గ్రామస్థులకు అన్ని వేళలా, అన్ని విధాలా ఉపకరించే వ్యక్తి అని భావం. ఇంకయ్యగౌడు తన పదవిని పాత్రను 'తలారి'తో పోల్చుకోవడం అతని నమ్రతనే కాదు, ప్రజలకు నిజమైన సేవ చేయాలనే అతని చిత్తశుద్ధినికూడా చాటుతున్నది. తన పదవిలోని అంతరార్థాన్ని సామాన్యమైన మాటలో ఇంత సూటిగా, సముచితంగా వెల్లడించినందుకు గౌడ్‌ను నేను అభినందిస్తున్నాను.

కాంట్రాక్టు రంగంలో అందెవేసినవారు?

కాంట్రాక్టు, హోటల్ వ్యాపారం.... వీటి నెల్లూరీయుల పెట్టిన పేరు; ప్రసిద్ధులు, హోటళ్ళకేమోగాని, కాంట్రాక్టు రంగంలో మాత్రం మనవారిది మొదటి వరుస. పెద్దపెద్ద పనులు చేయాలన్నా, పెద్దపనులు తక్కువకు చేయాలన్నా ఇంజనీర్లకు కావలసినది నెల్లూరువారే నంటారు సాహసంగా పెద్ద పనులు తీసుకోవడంలోనేకాదు, ధైర్యంగా చేయించడంలోనే కాదు, తెంపుగా తినిపించడంలోనేకాదు, [illegible] ఆపేరుతో ఈపేరుతో బకాయిలు జనం అరగించడంలోకూడా మనవారు ఘటికులు కావడం విశేషం.

అందువల్లనే మన జిల్లావారి కీర్తి రాష్ట్రందాటి దశదిశలా వ్యాపించింది. నెల్లూరు జిల్లాలో పెద్ద కాంట్రాక్టరంటే ఇయితే రాష్ట్రంలో పనులు చేస్తున్నవాడు గానే లెక్క. నాలుగుచేతులతో సంపాదించినా, దండి కర్నాటకలో చేసేవాడి క్రింద లెక్క. ఇది పూర్వం సంగతి; ప్రస్తుతవిషయంకొస్తే ఇటీవల మనవారి రంగం ఒరిస్సా, మధ్యప్రదేశ్, యు.పి., మహారాష్ట్ర, కేరళ, గోవాలకుకూడా విస్తరించింది. ఇక్కడివారు కొందరు పెద్ద కాంట్రాక్టరు తెలుగు దేశంలో తెలుగు దేశంలోనే పెద్దపెద్ద పనులుచేస్తూ తలాయి రాష్ట్రాలకంటే బాగానే గడిస్తున్నారు. వాబుండగా మనకేమిటయం అనే తెలుగు ధీమా ఒకటి మనసులో ఏర్పడింటిగదా! ఏమైతేనేమి కాంట్రాక్టు రంగంలో మాత్రం దేశవ్యాప్తమైన మన జిల్లావారి పేరు ప్రఖ్యాతులనుబట్టి మనం నిజంగా గర్వించవచ్చు.

ఇవ్వాళ ఒక కొత్తవార్త తెలిసి నాకు ఎంతో హర్షం కలిగింది. ఉదయగిరి ఎం. ఎల్. ఏ. శ్రీ రాజమోహన్‌రెడ్డి ప్రస్తుతం కొచ్చిన్, గోవా, వగైరాలోట్ల పనులు చేస్తున్నారు; ఇక్కడాయనకు బండమూల : కోలార్ దీవుల్లో పెద్ద పెద్ద పనులే వచ్చాయట. ఇక ఆయన ఎక్కువగా ఢిల్లీలోనే మకాం పెట్టవలసి వస్తుందట. సముద్రాల అవతలకూడా మన కాంట్రాక్టర్ల రంగం విస్తరించినందుకు నావంటివారి సంతోషం సంగతి అట్లుంచినా; ఇక తరచు ఢిల్లీకిపోయే అవకాశం లభించవచ్చని. పెద్ద నాయకుల దర్శనభాగ్యం ఎక్కువగా పొందవచ్చునని, చిల్లిగవ్వ ఖర్చులేకుండా ఫ్రీగా బోర్డింగ్ లాడ్జింగ్ సౌకర్యాలు అనుభవించవచ్చునని కొందరు సంబరపడుతున్నారట.

అమర్యాద ఒక వదంతి వెలువడింది. ఈసారి ఉదయగిరిని ఎవరికైనా దానం చేసి, రాజమోహన్‌రెడ్డి తాను పార్లమెంటుకు పోదలమనుకుంటున్నారని అన్నారు. అది నిజమైతే ఈ ఆలోచనా నిజమని,న్యాయమని అనుకోవచ్చుగదా! న్యాయం ఎందుకంటారా? ఒకదానికొకటి అలంబనం గదా!

అది పోనివ్వండి - తె. ప్ర. క. కాంగ్రెస్ అధ్యక్షత్వం రాజమోహన్‌రెడ్డి నుండి మారినందువల్ల ఒకిపోయామని ఆ వర్గంవారు నెల్లూరు మొదలు ఢిల్లీవరకు

—కొరవ 10 వ పేజీలో

జమీన్ రైతు

విద్యుత్ కోత ఎందువల్ల?

అన్నపుణ్యాన దానిశ్రమ్మిస్తే రాతుకు పుణ్యాన పూతపోశా తన్న సామెతను ఎన్టీ ఆర్ పరిపాలనకు అన్వయించడం కొంచెం మొరటుగానే తోచవచ్చు. కాని, జరుగుతున్న సంఘటనలుచూస్తుంటే సాధించిన అభివృద్ధినికూడా ఛిన్నా భిన్నం చేయడానికే ఆయన కంకణధారుడైనారా అన్న సందేహం కల్గుతూంది. లేకుంటే మిగులు రాష్ట్రంగా పేరుసంపాదించి, దేశవ్యాప్తంగా పెద్దపెద్ద పారిశ్రామిక వేత్తలను ఆకర్షిస్తున్న మనరాష్ట్రంలో విద్యుత్ కోత ఏమిటి? ఫ్యాక్టరీలు మూతపడి వేలాదిమంది కార్మికులు వీధులపాలు కావడమేమిటి?

దాదాపు పక్షం రోజులనుంచి రాష్ట్రమంతా తీవ్రమైన విద్యుత్ సంక్షోభంలో చిక్కుకపోయివుంది. ప్రభుత్వం విద్యుత్ కోత కేవలం భారీపరిశ్రమలకే పరిమితమని చెప్తున్నా, ఇంటి వాడకందారులనుంచి రైతులవరకు ఈ కొరతను తప్పించుకోలేక పోతున్నారు. పరిశ్రమలకు 60 శాతం విద్యుత్ కోత అంటున్నారు; కానీ యంత్రాలు నడవడానికి అవసరమైన 'లోడ్' తో కరెంటు రాకపోవడంతో దాదాపు రాష్ట్రంలోని అన్నిపరిశ్రమలూ లే-ఆఫ్ ప్రకటించి, తలుపులు మూతవేస్తున్నాయి. టౌనులలో, పల్లెటూళ్ళలో కూడా రోజూ నాలుగైదుగంటలకు పైగా కరెంటు వుండడంలేదు. చిటికిమాటికి లైట్లు వెలగడం, ఆరడంతో చికాకు కల్గుతూంది.

ఇది ప్రత్యక్షంగా కన్పించే ప్రభావమైతే, విద్యుత్ కోతవల్ల ప్రజలు పలు పరోక్ష పరిణామాలనూ ఎదుర్కోవలసివస్తూంది. రైళ్ళన్నిటినీ నడపడం మాతరంకాదని రైల్వేశాఖ ప్రకటించింది; గ్యాస్ సిలెండర్లు, పెట్రోలు సరఫరాలకు తీవ్ర ఆటంకాలెదురౌతున్నాయి; సిమెంట్ ఇస్తా నల్లబజారులో పాతికరూపాయల వరకు అధికధరలకు అమ్ముడుపోతూంది పరిస్థితి ఇట్నే కొనసాగితే ఇంకా ఎటువంటి వార్తలు వినవలసివస్తుందో చెప్పలేము.

తెలుగుదేశం అధికారంలోకి వచ్చినతర్వాత, ఈ నాలుగేళ్ళలో విద్యుత్ రంగంపట్ల చూపిన అశ్రద్ధ, అలక్ష్యాలుతప్ప ఈ విపత్కర పరిస్థితికి వేరుకారణంలేదు, శ్రీశైలం, నాగార్జునసాగర్ జల విద్యుత్ కేంద్రాలు ఇదివరకు 7 వేల మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తిచేసేవని, నీటికొరత కారణంగా ఇప్పుడు 4 వేలకు మించి ఉత్పత్తి కావడంలేదని, విద్యుత్ కొరతకు వాన లేమితప్ప, ప్రభుత్వ తప్పిదంకాదని నార్ల తాతారావుచెప్తున్న మాటలు కంటినీటి తుడుపులే! కాంగ్రెస్ ప్రభుత్వాలు దిగిపోయినతర్వాత తెలుగుదేశం ఒక్క కొత్త విద్యుత్ ప్రాజెక్టూ చేపట్టలేదు. ఉన్నవాటి నిర్వహణకు సరైన నిధులివ్వలేదు. ఫలితంగా పలు విద్యుత్ కేంద్రాలు మరమ్మతులు లేక మూలపడుతున్నాయి; ఉత్పత్తి అయిన విద్యుత్‌ను రాష్ట్రం నలుమూలలకు సరఫరాచేయడానికి తగిన ప్రాథమిక వసతుల కల్పనలోకూడా ప్రభుత్వం శ్రద్ధచూపడంలేదు.

పారిశ్రామిక రంగంలో ఇప్పటికే మన రాష్ట్రం ఎంతో వెనుకబడివుంది. విద్యుత్ చాలినంత లేదనే సందేహం కల్గితే కొత్త పరిశ్రమలు ఇక్కడ నెలకొనడం అసంభవం.

ఒక్క విద్యుత్తేకాదు, నీటిపారుదల రంగాన్నికూడా ఎన్టీ ఆర్ ఇటనే నిర్లక్ష్యంచేస్తున్నారు. కొత్త ప్రాజెక్టులు చేపట్టకపోవడమేకాదు, సోమశిల వంటి ప్రాజెక్టులకు నిధులివ్వడంలేదు. ఒకవైపు రాష్ట్రంలో కరువు విలయతాండవం చేస్తూంది. ఇంకొకప్రక్క భూమిపై వత్తిడి పెరగడంతో, మెటపొలాలు మాగాణులెపోతున్నాయి. నాగార్జునసాగర్ వంటి పథకాలలో ఆయకట్టు అనధికారికంగా పెరిగిపోతూంది. ఈ పరిస్థితులలో నీటిపారుదల వసతులు పెంచకపోతే రానున్న కాలంలో రాష్ట్ర రైతాంగం గడ్డు పరిస్థితుల నెదుర్కోవడం తప్పనిసరి.

ఎన్టీ ఆర్ ఓట్లకోసం గడిబిని సంక్షేమ పథకాలు చేపట్టడం ఎవరికీ అభ్యంతరకరంకాదు. అయితే ప్రభుత్వ ఖజానానంతటినీ వాటికే కాజేసి, రైతాంగం భవిష్యత్తును, పరిశ్రమల మనుగడను బలిచేయడం ఘోరమైన నేరం. ప్రభుత్వం తక్షణం తనవైఖరిని మార్చుకొని, దీర్ఘకాల ప్రయోజనాల దృష్టితో తన ప్రణాళికలను రూపొందించడం అవసరం. ప్రభుత్వంలో ఆ మార్పు రాకుంటే ప్రజలే అందుకు తగిన ఒత్తిడి తీసుకొనిరావాలి.

జమీన్ రైతు

30-4-1937

వెంకటగిరి ఎస్టేటు
సెకండు ప్రిన్స్‌గారికి

ఎస్టేటు వ్యవహారాలు తమరి కనుసన్నల మెలగుచుండుటవలన ఈ లేఖ తమరికి వ్రాయబడినది.

అనేక సంవత్సరాల నుండి తమ పెత్తనం క్రింద వుండే ఎస్టేటుయందు జరుగుచుంటే అక్రమాలు, రైతుల కష్టముల గురించి పత్రికల ముఖమునను, మహాసభలలోను వెల్లడి యగుచున్నవి. ఎస్టేటును కోర్టు ఆఫ్ వార్డ్సులో కలిపితేగాని పరిపాలన చక్కబడుటకు, రైతులు సుఖపడుటకు అవకాశములు లేవని అనేక మహాసభలలో తీర్మానములు గావింపబడెను. మొన్న 25 తేది పొదిలిలో జరిగిన సభలోగూడ ఈ తీర్మానము గావింపబడినది.

జలాధారాలు లేక్ష్యమైపో... పన్నులు దానికి అదీ కోపు పెట్టుచుంటున్నా, క్రొత్త ఖజానాలు ఏమీ నిర్మించనున్నా, వుంతేలానిసన్నా నాయుడు స్థితిలో పెట్టుకొనుటకు మీకు పూనుకొనడంలేదు. ఎన్నికల తర్వాత ఎక్కడ జారినా క్రిమినల్ కేసులు. ఎస్టేటు తరపున రైతులలో అశాంతి ప్రబలిపోయివున్నది రైతు ఎస్టేటుకు మూలకేంద్రమనియు, రైతు శ్రేయమే ఎస్టేటు శ్రేయమనియు మీరు యింత వరకు గుర్తించలేదని చెప్పవలసి యున్నది. గత ఎన్నికలలో మీ ఎస్టేటు రైతుబిడ్డమే అత్యధిక ఓట్ల భేదంతో మిమ్మోడించెను. మీరు, మీ ఉద్యోగగణమంత యెన్ని ఆశలు కల్పించినను యెన్ని నిర్బంధములు పెట్టినను పోతింగు స్టేషన్ గేటు దగ్గరవరకు మీకే ఓటిచ్చెదమన్న మీ రైతులందరు మీకు వ్యతిరేకముగ యిచ్చిరి. అంతటితోనైనా మీరు రైతుల హృదయములను నరిపెట్టి శ్రేయస్కరమగు మార్గము తొక్కుటలేదు.

ఇకనైనను రైతుశ్రేయమే మీ భాగ్యమని గుర్తెరిగి ప్రవర్తించ మొదలిడినచో ఎస్టేటు యందు ... అశాంతి తొలగిపోవును ... చక్కబడగలదు. ... మార్పు కలుగును ... పరిస్థితులు విషమించగలవు.

యానాదివానిని
పోలీసులు కొట్టుట

బుచ్చిరెడ్డిపాలెం పోలీసు స్టేషనుకు చెందిన కోడూరుపాడు ... పోలీసులు 26-4-37 తేది మధ్యాహ్నం 11 ఘంటలకు ... యానాది మెరిక ... కుండలు ... తమ ఇంద్లకు రమ్మని కోరగా ... నిరాకరించినందున ... కొట్టినట్లు, ... నెల్లూరు గవర్నమెంటు ఆస్పత్రిలో అడ్మిటు చేయబడ్డట్లును దీనిని గూర్చి జిల్లా యానాది సంఘ ప్రెసిడెంటు వెన్నెలకంటి రాఘవయ్యగారు తగు క్రిమినల్ చర్య పుచ్చుకో నున్నట్లును తెలియుచున్నది. ★

50 ఏళ్ల క్రితం ఈవారం

అనాథసంస్థలా పశువుల ఆస్పత్రులు?

గ్రామాలలోని పశువుల ఆస్పత్రులకంటే అనాథ శరణాలయాలు ఎంతో నయం ఎందుకంటారా? అనాథ శరణాలయానికి అద్దెదో స్వంతదో ఒక భవనముంటూ వుంటుంది; స్వంతదైతే ఆ భవనాల నిర్వహణ బాధ్యత ప్రభుత్వమే వహిస్తుంది శరణాలయాలకు కావలసిన సౌకర్యాలన్నిటినీ సమకూరుస్తుంది. కాని పశువుల ఆస్పత్రుల సంగతి ఎవరికీ పట్టదు!

అవసరాన్నిబట్టి కేంద్రస్థానంలో పశువులఆస్పత్రినినెలకొల్పారు; శిథిలావస్థలో వుండి పేరుకు భవనంగావుండే ఇంటిని ఎవరైనా దానంచేస్తే దానికొంత, అవసరం గివసరం లేంచోట ఆస్పత్రి పెడతారు అటువంటి ఆస్పత్రికి పశులూ రావు; ఆస్పత్రి సిబ్బంది కాపురముంటరు. పై అధికార్ల ఇన్‌స్పెక్షను, రిమార్కులు గిమార్కులు యథాప్రకారం జరిగిపోతుంటాయి.

ఒకవేళ ఎక్కడైనా మంచిచోట, అందరికీ అందుబాటైనచోట ఎక్కువమందికి వుపయోగకరమైనచోట ఏదాతైనా స్థలమిచ్చి, భవనం కట్టించిఇస్తే దచిం...దానికి నిర్వహణ బాధ్యతను కూడా అదాతో, ఆ కృషికుడో, లేక ఆ గ్రామస్థులో వహించాలి; పశుసంవర్ధకశాఖ దానిసంగతి పట్టించుకోదు; ఆ భవనం తన దిక్కు అనుకోదు. ఒక అనాథక్రింద పరిగణిస్తుంది; సిబ్బందికి వేలకువేలు జీతాలు చెల్లిస్తారుకాని, భవనాన్ని సరైన స్థితిలో వుంచడానికీ, దానికి తగిన వసతులు సమకూర్చడానికి చిల్లిగవ్వ వెచ్చించరు; అది తమబాధ్యత కాదనుకుంటారు.

ఆ కాళోధి గార్లు అంతవరకు సరిపెట్టుకుంటే సంతోషించవచ్చు. తాము ఆస్పత్రిని సందర్శించినదానికి గుర్తుగా ఒకేమైక వుచిత సలహాలు రిమార్కులుగా వ్రాసిపోతాము. అదిలేదు ఇదిలేదు, అది కట్టించాలి ఇది కదగొట్టించాలి, అది వేయించాలి ఇది తీయించాలి.... ఇదీ పశుసంవర్ధకశాఖ వున్నతాధికార్ల దసవు. భవన నక్రమ నిర్వహణకు, అభివృద్ధికి తమశాఖనుండి నిధులు మంజూరు చేయించడమో లేదా కలెక్టరుగారి ద్వారా జడ్ల నిధులనుండి మంజూరు చేయించడమో చేయగలిగితే బాగుంటుంది. ఎందువల్లనో వారికి అటువంటి ఆలోచనేరాదు.

నెల్లూరుకు నాలుగుమైళ్ళ ... నగర్‌లో (ముత్తుకూరురోడ్డు) శ్రీ గుమ్మాపాటి రామచంద్రారెడ్డిగారి విరాళంతో ఒక చక్కని పశువుల ఆస్పత్రి భవనం నిర్మాణమైంది.

—కొరవ 7 వ పేజీ

జనవాణి

ఎవరికంటా నీరోలకని స్థితి న్యాయరంగం ధ్యేయంకావాలి!

[illegible] తీర్మానం కల్పించింది.

25 వతేదీ సాయంత్రం జిల్లాకోర్టుఆవరణంలో జరిగిన బార్ సాంవత్సరికవిందు [illegible]

నెల్లూరు బార్‌లో కృష్ణయ్యర్

[illegible] సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ వి. ఆర్. కృష్ణ అయ్యర్ ఉపన్యాసం [illegible] సందర్భంగా శ్రీ కృష్ణ అయ్యర్ చెప్పిన [illegible] న్యాయమూర్తి న్యాయవాది [illegible] పలసినవే! [illegible]

[illegible]

రాజ్యాంగంలో [illegible] న్యాయమూర్తులు [illegible] రాజ్యాంగ [illegible] భారతదేశంలో [illegible] న్యాయవాదులు, న్యాయమూర్తులు [illegible] దేశభక్తి ప్రతిన్యాయవాదికీ తప్పనిసరిగా [illegible] న్యాయవాదులు [illegible] సాంఘిక న్యాయం [illegible]

—కొరవ 11వ పేజీలో

మండలాల ఓట్ల వివరం

కలువాయి

	కాం.	తె.దే.
[illegible]	100	184
	230	110
బ్రాహ్మణపల్లి	418	201
[illegible]	312	355
,,	201	369
[illegible]పాళెం	334	127
వెంకటరెడ్డిపల్లి	163	483
[illegible]పల్లి	93	199
[illegible]పల్లి	149	344
[illegible]పల్లి	228	135
,,	116	210
చెంకలపాళెం	205	298
కలువాయి	300	314
,,	284	288
,,	370	265
,,	354	294
,,	310	314
,,	341	284
,,	337	190
నూకనపల్లి	199	285
తెలుగురాయపురం	472	180
తోపుగుంట	208	272
,,	196	225
వాలాజీరావుపేట	104	207
చింతలాత్మకూరు	331	276
చీపినాపి	176	187
,,	172	240
వర్లకొండ	284	217
కేశవనేపల్లి	289	204
తిరుమలపాడు	272	81

ఎడలబోట్లపల్లి	411	370
ఎదవల్లి	391	259
పెదగోపవరం	135	456
దాచూరు	264	310
,,	379	297
తోకంచి	212	115
పెరంకొండ	397	309
పంద్లూరు	435	2

అనుమసముద్రం పేట

	తె.దే.	కాంగ్రెస్
రేలగుంట	297	172
రాజవోలు	144	147
రాజవోలు	126	177
చవటభీమవరం	147	160
,,	175	180
గుడిపాడు	200	187
,,	236	178
అబ్బాసాహెబ్‌పేట	228	147
గుంపర్లపాడు	205	199
,,	225	143
తంగిపాడు	128	180
పెద్దబల్విపురం	307	266
కాకర్లపాడు	165	34
జమ్మవరం	339	212
కావలి ఎడవల్లి	287	243
,,	293	255
చెల్లలగుంట	208	81
అక్కంగారాడు	198	95
శ్రీకొలను	536	54
,,	496	40

—కొరవ 10వ పేజీలో

సందేశాత్మకమైన ఒక మహాకావ్యం 'బాలయోగీయం'

'పద్మశ్రీ'- 'కళాప్రపూర్ణ' డాక్టర్ బోయి భీమన్న రచించిన 'బాలయోగీయం' ఒక అద్భుతము, అపూర్వమూ అయిన మహా కావ్యం. కవితా కళా మర్మజ్ఞుడు [illegible] అయిన మహాకవి [illegible] ఒక కావ్యం [illegible] [illegible] ఈ కావ్యం [illegible] ఉదాహరణ.

[illegible]

'బాలయోగీయం' అనే ఈ మహా కావ్యం [illegible]

'ముమ్మిడివరం'లో [illegible] బాలయోగిని గూర్చి తెలియనివారెందరు, [illegible] 'బాలయోగీయం' [illegible] ఆ యోగిని గూర్చి [illegible] సందేశాత్మకమైన మహాకావ్యం [illegible]

> ## గ్రంథ సమీక్ష
> రచయిత
> డాక్టర్ బోయి భీమన్న
> ప్రతులకు
> "సాహితినిధి"; I. C. 85
> విక్రంమంజిల్ కాలనీ,
> హైదరాబాదు-500482
> వెల రూ 21 లు
> - సమీక్షకుడు -
> అగస్త్యరెడ్డి వెంకురెడ్డి
> ఎం.ఏ., ఎల్ఎల్. బి.

కానేక సమస్యలను చర్చించి నిజాత్మ గతమైన అభిప్రాయాలను మోమాటము లేకుండా అభివ్యక్తంచేసే సహృదయ రసజ్ఞ పాఠకుల మనస్సులను ఆలోచనలవైపు మళ్ళించి పరమార్థరూపమైన పత్య సందేశాన్ని ప్రబోధించడం చూస్తాము.

ఈ కావ్యాన్ని భీమన్నగారు 17 శీర్షికల క్రింద విభాగించి ఒక్కొక్క శీర్షికక్రింద యోగి ఒక్కొక్క జీవిత ఘట్టాన్ని వివరిస్తూ ఒక్కొక్క సాంఘిక దుర్నీతిమగూర్చి తన ఆవేదనను వెల్లడిస్తారు.

ఎక్కడో ఒకచోట తపోదీక్ష వహించి పరమయోగి శ్రేష్ఠునిగా సమాజం మధ్యకువచ్చి మహోన్నతమైన దివ్య సందేశంతో హిందూజాతిని పునః ప్రతిష్ఠా రన్న ప్రగాఢ విశ్వాసంతో ఎదురు చూపులు కంటించుకొంటున్న కవి హృదయ పయోనిధిని "బాలయోగి మౌనిందాడు" అనే వార్త అల్లకల్లోలంగా కలచివేసింది. ఆ కల్లోలంలోనుండే ఈ కావ్యామృత కలశం ఆవిర్భవించింది.

"ప్రాణతరిగిన దివ్వెకు శైలముట్టు వాడిపోయిన తోటకు వర్షపట్టు"

—కొరవ 11వ పేజీలో

కుప్పలు తగలేసే దుర్బుద్ధి పల్లెల్లో ఎందుకు పుట్టుందోంది?

నిడిగుంటపాళెం ఉప్పునీటి పథకం

-కొరవ 7వ పేజీలో

జిల్లావార్తలు

తురిమెర్ల బస్సు ఫిర్యాదు

అల్లూరు అగ్నిప్రమాదం

రెండు కొత్త మొలగొలుకు రకాలు

-కొరవ 7వ పేజీలో

నిధులకై అన్నకు వినతి-తృటిలో తప్పిన ఓటమి పరాభవం!

నెల్లూరు మునిసిపల్ ముచ్చట్లు

-కొరవ 7వ పేజీలో

నెల్లూరు ముచ్చట్లు
విహంగ వీక్షకుడు

రెవిన్యూమంత్రి

రెవిన్యూమంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి 30 తేదీ నెల్లూరు వచ్చారు. ఇందుకూరుపేట, కావలి తాలూకాలలో పర్యటించారు. 2 తేది తిరుమల పాలిమర్స్ శ్రీ నే— నారసింహారెడ్డి (తిరుమలస్వామివార) మహోత్సవానికి హాజరై ఆ సాయంత్రమే తిరిగి హైదరాబాదు వెళ్ళారు.

జి.ప్ర.ప. వైస్ ఛెర్మెన్

నెల్లూరుజిల్లా ప్రజా పరిషత్ తొలి సమావేశం 2 తేది సాయంత్రం జరుగుతుంది. ఆ తరువాత 8-30 కి శ్రీ నేదురుమల్లి నారసింహారెడ్డి పదవీస్వీకారం చేస్తారు. వైస్ ఛెర్మెన్ ఎన్నిక కూడా తొలి సమావేశం లోనే జరుగుతుందట.

అయితే వాళ్ళే ఈ ఆపార్యపదవు ఎవరిదైంది రెవిన్యూమంత్రి శ్రీనివాసులురెడ్డి ఇప్పటివరకూ బయటపెట్టలేదట. నల్ల నారాయణ శెట్టి, వేనాటి మునిరెడ్డి వంటి వారందరూ ఆయన చెప్పకుండానే రంగంలోనుండి జారుకున్నారు; ఇప్పుడు మిగిలివుంటేది కోవూరు శ్రీరంగారెడ్డి (కొడవలూరు), నాయుడు రామ్మోహన్ (కావలి) శ్రీరంగారెడ్డి స్నేహితుడనే గారు. ఆయన్ను కారణంగానే నవ్యంత నియోజకవర్గం పోగొట్టుకోవలసి వచ్చిందని కేవలం కవ్వమైపోతూంది మంత్రికి అన్ని పెద్దవాళ్ళకేనా, చెప్పుకుంటున్నారిని వెనుకకువేనా అని రామ్మోహన్ ప్రశ్నిస్తున్నారు. చివరకు పరిణామం ఎవరి తరలో పడుతుందో!

187 సొసైటీలు

ఎన్టీఆర్ తెలుగుదేశం ప్రభుత్వంలో పుట్టిన విక ఉదారి సహకార విధానం ప్రకారం సింగిల్ విండో సహకార స్కీం క్రింద జిల్లాలో 187 సొసైటీలను జిల్లా కలెక్టరు అనుమతించారు. సహకార శాఖాధికారులు రెవిన్యూ మంత్రి గిరిని గారితో వచ్చి సొసైటీల పునర్వ్యవస్థీకరణ ఉంచడానికి దారితీశారు రద్దు అధికారుల హెచ్చరికతో శ్రీ జన కొత్తగా ప్రతి సొసైటీ అధ్యక్షతాలను వ్యక్తిగతంగా విని, పరిశీలించి అధికారులు నిర్ణయించినదానికంటే 40 సొసైటీలను అధికం చేశారు. పెరిగిన వాటిలో అధికభాగం జిల్లా ఉత్తర ప్రాంతంలోనే వుండటం విశేషం, అంటే, న్యాయం చేయడానికి కలెక్టరు నిమాత్రం ఒప్పుకోలేదన్న మాట.

కోర్టు సెలవలు

జిల్లా జడ్జి కోర్టు, ఎడిషనల్ జిల్లా జడ్జి కోర్టు సబ్ కోర్టులు 25 తేది వేసవి సెలవలకు మూతపడ్డాయి.

జిల్లా మునసబు కోర్టులలో ఆఖరు పని చేసే రోజు మే 7.

అన్ని కోర్టులు జూన్ 1 తేది తెరవ బడతాయి.

వరకట్నం చావు

నెల్లూరు దర్గామిట్టలోని ఆర్టీసి క్వార్టర్సు దగ్గర కాపురముంటున్న హేమలత అనే పంతొమ్మిదేళ్ళ యువతి వరకట్నం రక్కసి కోరలలో పడి నలిగి పోయింది; 25 తేది మధ్యాహ్నం ఆమె తన భర్త ఇంట్లో ఉరిపోసుకుని చనిపోయిందట.

ఆమెకు, దేగపూడి రాజుపాళెంలో టీచరుగా పనిచేస్తున్న సుబ్బరాయుడితో వివాహం జరిగి సంవత్సరం కావస్తోంది. కట్నం కానుకలు ఇచ్చే విషయంలో 20 వేల రూపాయలు నగదు, 15 సవర్ల బంగారం వగైరా ముట్టజెప్పారట. కాని చనిపోయిన యువతి కుటుంబ సభ్యులకు మరింత ఇచ్చుకునే శక్తి లేదు. ఇక, ఆమె భర్త, పుట్టింటికి వెళ్లి తీసుకురమ్మని పీడించటం మొదలు పెట్టారు. అదనపు కట్నం కోసం కొట్టడం తిట్టడం. అత్తింటినుంచి తెచ్చి వేయడం చేసేవారట. తిండికూడా సరిగా తిననివ్వక మాడ్చేవారట. ఈ వేధింపు భరించలేని ఆ ఇల్లాలు 25 తేది ఉదయం ఉరిపోసుకుని హరీ అన్నదట!

సుబ్బరాయుడు తన చేతులతో తాను హేమలతను చంపకపోవచ్చు. ఆమెను ఆత్మహత్యకు ప్రేరేపించే పరిస్థితి సృష్టించింది నిజం. అందుకే అతన్ని తక్షణం ఉద్యోగం నుంచి సస్పెండ్‌చేసి పోలీసుల చేత విచారించి శిక్షింపజేయాలని మహిళాప్రగతి వేదిక కలెక్టరును కోరింది.

ప్రాణం పోయింది, పెళ్ళయింది సొమ్ము సంపాదించాలనుకునే నీచ ప్రవృత్తి కలిగినవారిని సమాజంనుంచి వెలివేయడం అన్నా జరగకుంటే మంచి శిక్ష అవుతుందేమో!

పిడుగులుపడి ఐదుగురి చావు

ప్రకృతి ఎప్పుడు ఏ రూపంలో మృత్యుదేవతై ఎవరిని కబళిస్తుందో అర్థంకాదు. లేకుంటే ఒక్కటంటే ఒక్క రోజు జిల్లాలో ఐదుచోట్ల పిడుగులుపడి చావులు సంభవించడమేమిటి?

27 తేది మధ్యాహ్నం కురిసిన వర్షానికి పొదలకూరు మండలం బిరదవోలు, వింజమూరు మండలంలోని దూబగుంట, ఇందుకూరుపేట మండలం కొరుటూరు, ఓజిలిమండలం అచ్చుర్తావారిపల్లెలో పిడుగులు పడి ఐదుగురు చనిపోయారు; దూబగుంటలో ఒకే పిడుగుకు ఇద్దరు అక్కచెల్లెళ్ళు చనిపోయారు పాపం, నెల్లూరు రామలింగాపురంలో కూడా అదే సమయంలో పిడుగుపడింది కాని, ఎవరూ చావలేదు.

అధికారికంగా పిడుగుపాటువల్ల చనిపోయిన వారికుటుంబాలకు కలెక్టరు 5 వేల రూపాయలు చొప్పున సహాయం ప్రకటించారు.

రవీంద్ర జయంతి

వర్ధమాన సమాజం ఆధ్వర్యంలో 8 తేది సాయంత్రం టౌన్ హాల్ లో రవీంద్రుని జయంతి జరుగుతుంది. డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షత వహిస్తారు. నాగార్జున విశ్వవిద్యాలయం తెలుగు శాఖాధిపతి శ్రీ కొత్తపల్లి పున్నయ్య రవీంద్రుని గూర్చి ప్రసంగిస్తారు. వ్యాఖ్యాతగా శ్రీ పి. వి. రమణారెడ్డిగారు ఐచ్ఛిక ప్రసంగం ఇవ్వనున్నారు.

వర్ధని

'వర్ధని' థియేటర్ నాలుగవ వార్షికోత్సవం 27 తేది హాల్లోనే ఘనంగా జరిగింది. జనార్దనరెడ్డి పర్యవేక్షణలో అధ్యక్షులు శ్రీ బెజవాడ వెంకట్రామరెడ్డి, మేనేజర్ సూర్యనారాయణ అతిథులందరినీ ఆప్యాయంగా స్వాగతించారు. తేనీటి విందు పేరుతో మినీడిన్నర్ వడ్డించి సాగనంపారు.

ఇండేన్ గ్యాస్

ఇండియన్ గ్యాస్ కొరతలో మా ఆశక్యమేమి లేదు, సిలిండర్లు సరఫరా కాకపోవడమే కారణం- అంటున్నారు ఇండేన్ గ్యాస్ కృష్ణారెడ్డి మద్రాసు కిస్మెనరీలో సాంకేతిక లోపాలు, ఫిల్లింగ్ స్టేషన్లలో లోపాలవల్ల రాష్ట్రమంతటా ఇదే పరిస్థితి నెలకొని వున్నదన్నది ఆయన వివరణ.

థియేటర్ "త్రివేణి"

"హౌస్ ఫుల్ బుకింగ్ విల్" అని స్వర్గీయ టి. వి. రమణారెడ్డి ఒకసారి టౌన్ హాల్లో ఏదో నాటక ప్రదర్శన సందర్భంలో సీరియస్‌గా అని ప్రేక్షకులను పొట్టచెక్కలయ్యేట్లు నవ్వించారు.

ఇప్పుడు నిత్యం దేశంమీదకు దూసుకున్న తెలుగుచిత్రాల సంఖ్య పెరిగిపోతున్నా! కష్టకాలంలోనేగాక పల్లెల్లో కూడా వెలుస్తున్న కొత్త సినిమాహాళ్ళు అన్నీ ఖ్యాళీమైపోతున్నాయి: కాని కలెక్షను మాత్రం దినదినానికీ నాస్తి అంటున్నారు. ఈ పరిస్థితి చూచిన వృద్ధ ఏ మువ్వయిదేళ్ళ క్రితమో హాస్యనటుడు రమణారెడ్డి అన్నమాట స్మృతిలోకి వచ్చింది.

వరుకూరులో "శ్రీ వాణి" పేరుతో అందమైన థియేటరును నిర్మించిన శ్రీ వేమారెడ్డి వెంకురెడ్డి కొటకట్లగూడూరు హైస్కూలు ప్రక్కన "త్రివేణి" పేరుతో మరో థియేటరును నిర్మించి 30 తేది రెవిన్యూమంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి చేత ప్రారంభోత్సవం జరిపించుకున్నారు. సహజంగా- చిత్ర నిర్మాత పత్రికల ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వెంకురెడ్డి సహజ రాజకీయ గోత్రం కాంగ్రెసు: ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల హక్కు అనుభవం అధికారంలో వున్న ప్రభువులది: వ్యాపారాన్ని రాజకీయాలకు ముడిపెట్టకూడదు గదా!

త్రివేణికి త్రీఛీర్స్ చెప్తున్నాము!

పంచాయతీరాజ్ ఉద్యోగుల సభ

నెల్లూరుజిల్లా పంచాయతీరాజ్ ఉద్యోగుల సమావేశం 26 తేది జరిగింది. శ్రీ సి. హెచ్. సుధాకర్ అధ్యక్షించారు. ఎమ్మెల్యే శ్రీ జక్కా వెంకయ్య, శ్రీ టి.వి రమణారెడ్డితదితరులు మాట్లాడారు.

తర్వాత జరిగిన కార్యవర్గ ఎన్నికలలో శ్రీ కనుపూరు శ్రీనివాసులు అధ్యక్షులుగా, శ్రీ కె. శ్రీనివాసులు ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనారు. శ్రీ పి. జరిశేషయ్య వందనాలు చెప్పారు.

నెల్లూరు బజారు

మొలగొలుకు	(పాతవి)	1800-00
..	(కొత్తవి)	1600-00
ఐ. ఆర్. 20 రూ 1200 నుండి 1400		

పిసిసి

(మొదటి పేజీ తరువాయి)

పదం వంటి పదవులేవీ శ్రీ వెంగళరావు ఇంతవరకు తీసుకోలేదని వారు ఏమన్నా అన్నారు. ఎన్నికలు జరిగిపోయిన తర్వాత శ్రీ వెంగళరావు ఎక్కువ సమయం ఢిల్లీలో కేంద్ర పత్రికల మంత్రిగా వివిధ రాష్ట్రాలలో పర్యటన జరపడంలో గడుపుతున్నారు. కీలకమైన కార్యక్రమాలను నిర్వహించడానికి ఢిల్లీలో ఎక్కువ సమయం గడపవలసి రావడంతో ఆశ్చర్యం లేదు. ఆయన ఇటువంటి పరిస్థితులలో కూడా పి. సి. సి. లో పరిమంది క్రమశిక్షణలో, కదిలేవారికి ప్రోత్సాహం కల్పించే ప్రయత్నం చేయకపోవడం సబబు కాదని ఆయన విమర్శకులు అభిప్రాయపడుతున్నారు. ఎన్నాళ్లో వారాంతపు సెలవు దినాలలో ఒకటి, రెండు రోజులు హైదరాబాదు రావడం, తెలుగుదేశం ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ప్రకటనచేయడంతో ఆయన పి. సి. సి. అధ్యక్షుని బాధ్యత తీరిపోయినట్లు భావిస్తున్నారన్నది వారి ఫిర్యాదు. బహుశా ఇవన్నీ శ్రీ వెంగళరావు చెవిన కూడా పడే వుంటాయి. అందుకే ఆయన మే వదవ తేదీన కాంగ్రెసు మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు, మునిసిపల్ ఛైర్మన్లు కౌన్సిలర్ల మహాసభను హైదరాబాదులో ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశానికి ప్రధానమంత్రిని కూడా రప్పించాలని ఆయన ప్రయత్నం. మండల ప్రజాపరిషత్ల సమావేశం ఏర్పాటు చేయడంలో తెలుగుదేశం కంటే కాంగ్రెసు ముందడుగు వేయడం ఒక విధంగా ప్రశంసనీయమే! అయితే ఈ సమావేశం ఏర్పాటులో కూడా శ్రీ వెంగళరావు ఏకపక్షంగానే నిర్ణయం తీసుకున్నారని కనీసం సీనియర్ నాయకుల చెవిన కూడ ఒకమాట వేయలేదని కొందరు అసంతృప్తి తెలిపారు, అయినా శ్రీ వెంగళరావు పోరటే అది! అది ఇప్పుడు కొత్తగా వచ్చిందేమీ కాదు! అని కొందరు సరి పెట్టుకుంటున్నారు. ★

తేదీలలో బ్రహ్మోత్సవముతాతృత్వం' జరుగు తుందని భక్తులను రమ్మని పిలుస్తున్నారు.

మొలగొలుకు

(5 వ పేజీ తరువాయి)

పంటనిస్తుంది. గింజ తెల్లగా వుంటుంది. ఈ రకం R P 5-32 X బల్కు హెచ్ 9 సంకరంతో తయారైంది. నాణ్యత 9672 వలెనే వుంటుంది.

రెండవది 28522. ఇది నాలుగు రకం, దిగుబడి 9674 కంటే నాణ్యంగా వుంటాయట. అంటే సన్న మొలగొలుకు కంటే కూడా మేలైన రకమన్నమాట. ఇదికూడా మెదవిరుపుకు తట్టుకొంటుంది. పైన పురహుపించిన 28600 కంటే వారం పదిరోజులు ఎక్కువకాలం తీసుకొంటుంది. దిగుబడి అత్యధికంగా వుంటుంది; సామాన్యం.

పైరెండు రకాల పరిశోధనాలయంలో మంచి ఫలితాలనిచ్చాయని, అందువల్ల రైతుల క్షేత్రాలలోకూడా సత్ఫలితాలనివ్వగలవని భావిస్తున్నామని శ్రీ వెంకటేశ్వరరెడ్డి చెప్పారు.

165-170 రోజులకు పంటవచ్చే మొలగొలుకు రకాలనే కొత్తకొత్తగా తయారు చేస్తున్నారు కాని, ఎడగారుకు పుకయోగపడే మొలగొలుకు లక్షణాలు గలిగిన తక్కువకాలపు రకాన్ని తయారు చేయటం మన పరిశోధనాలయం పూనుకోవడం లేదు. ★

మునిసిపాలిటీ

(8వ పేజీ తరువాయి)

లోరవలోపడి, ఫలంకే వెళ్ళలేదు. ఇక తెలుగుదేశానికి మిగిలింది ఛైర్మన్ ఓటుతో కలిసి పదిహేను.

ఆ సమయంలో కాంగ్రెస్ కౌన్సిలర్లు ఏమాత్రం మెళకువతో ప్రవర్తించి పోటీకి దిగివుంటేనా రమేష్‌రెడ్డి ఓటమి పరాభవం జరిగివుండేది. కానీ, పీరికా గ్రహింపులేదు! వచ్చినా తెలుగుదేశం నాదికిచూసి చలిజ్వరం తెచ్చుకునే అర్భకులు ఎక్కువ కావడంతో పోటీకి సాహసించనూ లేకపోయారట. పార్టీ ప్రతిష్ఠ పెంచడానికి దొరికిన అవకాశాలు జారవిడిచికూడా మునిసిపాలిటీకి మేమే నాయకులమని చెప్పుకోవడానికి సిగ్గుకల్గడం లేదా డీ? ★

జనవాణి

(3 వ పేజీ తరువాయి)

స్థలంతో కలిసి ఇప్పుడు దాని విలువ యాభైవేలరూపాయలు వుంటుంది. మెయిన్‌రోడ్డుకు వుండడం, అనేకపూర్తలు అందుబాటు కావడంవల్ల అది రైతాంగానికి అత్యంత పుపయోగకరంగా వుంది. అన్నిటానికి లెవలింగ్ జరగాలి; చుట్టూ కాంపౌండుగోడ కావాలి గోడ లేనిదాని వల్ల ఆస్పత్రి స్థలం పబ్లిక్ పాయిఖానా అయి, ఆస్పత్రి సిబ్బంది కిటికీలు తీయ

టంలా సుఖ్యాలు మూసుకొని జనిచేయవంసిన పరిస్థితిగా వుంది పకుసంవత్సరాల అధికారం ఆ సౌకర్యాలు కల్పించరా? ఏని ఎందుకు చర్యలు తీసుకోకూడదు? భవనానికి విద్యుత్ సౌకర్యం కల్పించమని పున్నమాధికారి ఏ ఇ తో గ్రామీణ విన్నాము. అయ్యగారు పుస్తకంలో గ్రాస్తే వెలిగిపోతాయా లైట్లు? ఎవరు వేలం వాలి? ఎవరు వేయించాలని ఆ అధికారి పుద్దేశ్యం? గ్రామస్థులనిగడూ. ఎంత అవాస్తవికలోకంలో విహరిస్తున్నారండీ ఈ అధికారులు!! సౌకర్యం కల్పిస్తే వుపయోగించుకోవడం కష్టం, తమకు వుపయోగపడే సంస్థలను పోషించుకోవడం, కాపాడుకోవడం గ్రామస్థులకు తెలియదు. ఆ యథార్థాన్ని పకుసంవత్సరాల గ్రహించాలి. గ్రామస్థులలో ఆ మాత్రం చైతన్యం వుంటే, సంఘ వ్యాపార వుంటే నెల్లూరు వంటి పట్టణాల ఆస్పత్రి భవనాలు అంత శిథిలస్థితిలో ఎందుకుంటాయి?

ఇంతకూ నేను చెప్పవచ్చిందేమంటే పశువుల ఆస్పత్రి భవనాలు అనాథ సంస్థలు కాకూడదు అని. ఒకసారి దాత లెవరైనా భవనాలు కట్టించిన తర్వాత దానినిర్వహణ బాధ్యతను డిపార్టుమెంట్ తీసుకోవడం అవసరం. మనుషుల ఆస్పత్రులెంత ముఖ్యమో పశువుల ఆస్పత్రులుకూడా అంతే ప్రధానమనిగుర్తించాలి

నెల్లూరు -యదార్థవాది

శ్రీ లక్ష్మీ నృసింహాయనమః

శ్రీ వేదగిరి లక్ష్మీనృసింహ స్వామివారి దేవస్థానము

నరసింహులుకొండ,

వేలం ప్రకటన

బ్రహ్మోత్సవములలో 11-5-87 తేది నుండి 14-5-87 వరకు నాలుగు రోజులు మాత్రము 1) తలనీలాలు పనూలుచేసుకొను హక్కు 2) సదరు నరసింహ కొండమీద టెంకాయలు అమ్ముకొను హక్కును మరియు 3) 15-5-87 నుండి 1988 సంవత్సరములో జరుగు బ్రహ్మోత్సవములు ప్రారంభమగు రోజువరకు సదరు దేవస్థానము వద్ద టెంకాయలు అమ్ముకొను హక్కును తేది 6-5-87 ఉ 9 గం నుండి బహిరంగ వేలంపాట జరుగును. వేలంపాటకు ముందు 250 రూపాయలు డిపాజిట్టు ప్రతి పాటకు విడివిడిగా చెల్లించి పాటలో పాల్గొనవలెను. పాట తెగినవెంటనే డిపాజిట్టు పోను మిగిలిన సొమ్ము చెల్లించవలెను. అట్లు చెల్లించని యెడల డిపాజిట్టు సొమ్ము జప్తు చేయబడును. వేలంపాట షరతులు పాటకు ముందు తెలియజేయబడును

వద్దినేని సాయిబాబా
కార్యనిర్వహణాధికారి

జిల్లా వార్తలు

(5 వ పేజీ తరువాయి)

విడవలూరు మండలాధీశుని కరెంటు కోర్కె

విడవలూరు సబ్‌స్టేషన్‌నుంచి తుమ్మగుంట వరకు కొత్తలైనువేసి వావిళ్ళ, రామతీర్థంవంటి ఏడు గ్రామాలకు లో వోల్టేజీ సమస్య తీర్చాలని మండలాధీశుడు శ్రీ రామిరెడ్డి కృష్ణారెడ్డి కోరుతున్నారు ప్రస్తుతమీ గ్రామాలకు కొడవలూరు మీదుగా కరెంటు సరఫరా చేస్తున్నారట. నేరలైను మంజూరైతే బిల్లుఅక్కరలేదట

మంత్రిగారు కల్పించుకోవాలని కరెంటు లైను ఒకటిక్కా

జనమందుగు యజ్ఞం

కోవూరు తాలూకా జనమందుగు శ్రీ సత్యానంద ఆశ్రమంలో మే 8, 9 10

శివారెడ్డి పద్యాలు

నర్తకి వార్షికోత్సవం

[illegible]

సరోజిని

[illegible]

ఎండుగడ్డి

[illegible]

రంగనాథస్వామి పుష్పపల్లకి

[illegible]

స్త్రీ ఆస్తి హక్కు

(2 వ పేజీ తరువాయి)

హైకోర్టులు ఆమెకు పరిమితమైన హక్కు మాత్రమే లభిస్తుందని తీర్మానించినవి. మద్రాసు, పంజాబు, గుజరాతు, బొంబాయి హైకోర్టులు ఆమెకు పరిపూర్ణమైన హక్కు సంక్రమిస్తుందని అభిప్రాయపడినవి.

చట్టానికి ముందుగాని, తరువాతగాని స్త్రీకి సంక్రమించిన ఆస్తిలో ఆమెకు పూర్తి హక్కును కలుగజేయడమే హిందు వారసత్వపు చట్టములోని 14 వ సెక్షను ఉద్దేశ్యము. చట్టము అమలులోకి వచ్చిన తరువాత స్త్రీకి సంక్రమించిన ఆస్తులలో ఆమెకు పూర్తి హక్కు లభిస్తుంది. ఈ చట్టము స్త్రీలకు సంక్రమించిన ఆస్తులకు సంబంధించియున్న హద్దులను తొలగించినది. ఆస్తి తిరిగి తనకు లభించినపుడు అది ఆమెకు అధీనమౌతుంది. అందువలన ఆమెకు ఆస్తిలో పూర్వమున్న పరిమిత హక్కు పరిపూర్ణమైన హక్కుగా పరిణతి చెందుతుంది. ఇది సుప్రీంకోర్టు తీర్పులోని సారాంశము.

ఆంధ్రప్రదేశ్ ఒరిస్సా హైకోర్టుల అభిప్రాయము యీ క్రిందివిధంగా వున్నది: హిందూ వారసత్వ చట్టానికి పూర్వము స్త్రీకి [illegible] సంక్రమించిన ఆస్తిలో పరిమిత హక్కు మాత్రమే వుండినది. [illegible] ఆస్తిని [illegible] పైతము అట్టి హక్కే లభిస్తుంది. [illegible] తనకు వున్నదాని కంటే యెక్కువ అధికారము యివ్వటకు వీలులేదు. అందువలన స్త్రీనుండి [illegible] ముందు ఆస్తి పొందినవారు [illegible] ఆస్తి తిరిగి ఆమెకే లభించజేసినట్లైతే ఆమెకు పరిమిత హక్కే దక్కుతుంది.

పై వాదము సమంజసమైనది కాదని సుప్రీంకోర్టు అభిప్రాయపడినది. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా హైకోర్టులు [illegible] స్త్రీవద్ద ఆస్తిపొందినవారి [illegible] పొరపాటు చేసినవన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చినది. హిందూ వారసత్వ చట్టములోని 14 వ సెక్షను స్త్రీ నుండి ఆస్తి పొందినవారి పరిస్థితి మెరుగుపరచుటకు ఉద్దేశింపబడలేదని, విషయాన్ని తిరిగి ఆస్తిపొందిన స్త్రీ పరిస్థితి దృష్ట్యా పరిశీలించవలసి వుంటుందని, పై హైకోర్టులు చట్టము అమలులోకి వచ్చిన తరువాత తనకు సంక్రమించిన ఆస్తిలో స్త్రీకి ఎట్టి హక్కు లభిస్తుందన్న విషయానికిబదులు ఆమెనుండి ఆస్తిపొందినవ్యక్తికి అందులో పూర్తిహక్కు సంక్రమించునా లేదా అన్న విషయాన్ని పరిశీలించినవని, ఆ పద్ధతి సరికాదని, ఏ వ్యక్తికాని తనకున్నదాని కంటే యెక్కువ యితరులకు చెందచెయ్యలేరన్న సిద్ధాంతము ఏ స్త్రీనుండి తనకు ఆస్తి సంక్రమించినదో ఆమెకే తిరిగి దానిని చెందచేసినపుడు వర్తించదని, ఆస్తిని ఆమెకుగాక యితరులపేర [illegible] చేసినయెడల పరిస్థితి వేరుగావుండేదని సుప్రీంకోర్టు స్పష్టము చేసినది.

పై పరిస్థితులలో తనకు లభించిన ఆస్తి [illegible] స్త్రీకి సంక్రమించే హక్కు [illegible] అభిప్రాయము సత్యదూరమువారు ★

ముహూర్తములు

మే 28, 29, 30 తేదులలో వివాహ శుభకార్యములు ఆచరించదగును.

ధరలు

వైశాఖమాసములో ధరలు యధా ప్రకారముగా వుండగలవు.

తొల్కరి

4-5-87 తేది సోమవారం నుండి తొల్కరి ప్రారంభం.

మే తిథులు

2	శని	చవితి	ప 9-44	గం. వ.
3	ఆది	పంచమి	ప 11-39	గం. వ.
4	సోమ	షష్ఠి	ప 1-42	గం. వ.
5	మంగళ	సప్తమి	ప 3-40	గం. వ.
6	బుధ	అష్టమి	సా 5-23	గం. వ.
7	గురు	నవమి	రా 7-03	గం. వ.
8	శుక్ర	దశమి	రా 8-03	గం. వ.

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

జమీన్ రైతు చందా

సంవత్సరం చందా రు. 50-00
ఆరు నెలలకు 26-00
విడి ప్రతి ఒక్కరూపాయి.

"ఇంటి దొంగలు"లో కళ్యాణచక్రవర్తి, అశ్విని

హౌస్‌ఫుల్ బోర్డు కోసం ఎన్ని పాట్లో..!

విడుదలైన చిత్రం కొన్ని వారాలపాటు హౌస్ ఫుల్‌గా ప్రదర్శింపబడుతూంటే దర్శకుడు, నిర్మాత చూసి మురిసిపోవడం సహజం. కాని, ఆ చిత్రం ప్రదర్శింపబడే థియేటర్‌లో రెండో రోజే హౌస్‌ఫుల్ బోర్డు పెట్టకపోతే తాము

మా మద్రాసు
సినిమా ప్రతినిధి

పూజించే దేవుళ్ళను నిందించాలా, ప్రేక్షకులను నిందించాలా లేక అంత చెత్తగా తయారుచేసిన తమను తామే నిందించుకోవాలా? ఒక నిర్మాత ఇటీవల తనచిత్రం విడుదలైన సందర్భంలో విజయవాడకు వెళ్ళాడు. థియేటర్ ఎదుట హౌస్‌ఫుల్ బోర్డులేదు. ఎందుకా బోర్డును తగిలించలేదని మేనేజర్ మీద కసురుకున్నాడు. "ఇంకా ఎనిమిది సీట్లు ఖాళీగావుంటే ఎలా బోర్డుపెట్టను?" అన్నాడు మేనేజరు. చివరికి ఆ నిర్మాతే ఆ ఎనిమిది టిక్కెట్లూ కొని, ఆ బోర్డు పెట్టించాడు. తన చిత్రానికి తనే టిక్కెట్లు కొనవలసిన గతి నిర్మాతకు పట్టింది పాపం!

స్టాంప్‌వల్ల తారల అవస్థ!

"అప్పుదొచ్చిన స్టాంప్‌వల్ల నిర్మాతలే కాదు; మేమూ నష్టపోతున్నాం," అన్నది ఇటీవల ఒకతార. "మీకేం నష్టం" అని అడిగితే, "ఇదివరకు వేసవికాలంలో ఊటీలోనో, కొడైకెనాల్‌లోనో, కాశ్మీర్‌లోనో షూటింగ్‌లు పెట్టుకునేవారు నిర్మాతలు. మేం హాయిగా వాళ్ళ ఖర్చులతో ఆ ప్రదేశాలకు వెళ్ళి గడిపేవాళ్ళం. ఈ ఏడు మేమిక్కడే ఈ వేడిని భరిస్తూ రావాలి. లేదా, మా స్వంత ఖర్చులతో ఊటీకి వెళ్ళాలి, కాని, స్వంత ఖర్చులతో వెళ్ళడానికి - మనసొప్పదే!" అని వాపోయింది.

అన్నను మరి, నిర్మాతల ఖర్చుతో అయితే మేకప్‌మెన్, హెయిర్‌డ్రెస్సర్, ఇంటిల్లిపాదినీ తీసుకెళ్ళొచ్చు, స్వంత ఖర్చుతో అయితే ఇంతమందిని తీసుకెళ్ళడం ఎలా?

'మా పరిశ్రమనెందుకు పాడుచేస్తారు, వెళ్లిపోండి!

(మా మద్రాసు విలేఖరి)

ఇక తెలుగుచిత్రాల నిర్మాణం కష్టాలు కొనితెచ్చుకున్నట్టుగుతుందని గుర్తించిన ఇద్దరు నిర్మాతలు మద్రాసునుంచి మకాం ఎత్తేశారు. వీళ్ళను ఒకవిధంగా బుద్ధిమంతులు అనుకోవలసిందే. మరి కొందరు నిర్మాతలు తమిళ, కన్నడ చిత్రాలు నిర్మించాలనుకునే నిర్ణయానికి వచ్చారు. ఒక నిర్మాత ఒక కన్నడ చిత్రాన్ని నిర్మించడానికి బెంగుళూరు వచ్చాడని తెలిసి, ఆతన్ని హోటల్‌గదిలో కొందరు కన్నడ చిత్రనిర్మాతలు చుట్టుముట్టి "తెలుగు ఫిలిం ఫీల్డును మీలాంటి నిర్మాతలు పాడుచేసిందిచాలక మా కర్నాటక ఫిలిం ఫీల్డును పాడుచేయడానికి ఇక్కడికి వచ్చారా? మీకు తక్కరగా కాల్ షీట్లు కావాలని ఇక్కడి తారలకు అధిక పారితోషికం ఎరగా చూపిస్తారు. ఇక్కడి చిత్ర నిర్మాణ వ్యయం పెంచేస్తారు. ఇక్కడి మా మార్కెట్‌ను పాడుచేస్తారు. మర్యాదగా వచ్చినదారినే వెళ్ళిపోండి!" అని బెదరించారట. కన్నడ చిత్రనిర్మాతలలో ఐకమత్యంవుంది. వాళ్ళు తలచుకుంటే ఏమైనా చేస్తారని భయపడ్డ ఆ నిర్మాత ఆరోజే బృందావన్ ఎక్స్‌ప్రెస్‌లో తిరిగొచ్చేశాడట.

ఏదోఒక బిగ్ బడ్జెట్ చిత్రం కోటిన్నర రూపాయలు వసూలుచేసిందని అన్ని సినిమాలనూ అంత భారీగాతీసి నష్టపోయిన తెలుగునిర్మాతలను ఇతరభాషల నిర్మాతలు ఎదుర్కొనడంలో తప్పేమీ లేదు.

నటి నటనమీద కేసు

పాపం నటన తనకు కోర్టుకు వెళ్లొస్తోంది. ఇటీవలే వివాహం రద్దు విషయంలో విజయం సాధించిన ఈమెమీద ఐదు లక్షల రూపాయల నష్టపరిహారం కోరుతూ వి. ఆర్. ముత్తు అనే నిర్మాత మద్రాసు హైకోర్టులో కేసు పెట్టాడు. ఈయన "దైవత్తిన తీర్పు" (దేవుడితీర్పు) అనే చిత్రాన్ని నిర్మించదలచి, నటనను

తెలుగు నిర్మాతలకు
కన్నడిగుల
హెచ్చరిక!

జనవరి 14 న బుక్ చేశాడట. కాని ఆమె ఇంతవరకు కాల్‌షీట్లు ఇవ్వనందువ ఆయనకు నష్టం కలిగిందట.

తెలుగు చిత్ర నిర్మాతలకు కూడా కొందరు తారలు షూటింగ్‌లకు హాజరవక నానా ఇబ్బందులు కలిగిస్తుంటారు కాని, అంతటి చర్య తీసుకునే ధైర్యం మన నిర్మాతలకు ఎక్కడుంది?

నిర్మాతలచే తారల మినీ స్టూడియో బహిష్కరణ

కారు డ్రయివర్‌ను కొట్టి క్షమాపణ చెప్పలేదు రాధ-అంబికల తల్లి సరసమ్మ. అందుకు నిరసనగా కొందరు నిర్మాతలు ఆ తారల మినీ స్టూడియో అయిన ఎ. ఆర్. ఎస్. గార్డెన్స్‌లో షూటింగ్‌లు జరపకూడదనే నిర్ణయానికి వచ్చారు. అనేకవిధాల తెలుగు చిత్రాల షూటింగ్‌లు ముందకొడిగా సాగుతున్నాయి. వాళ్ళు మా మినీ స్టూడియోను ఆదరించే స్థితిలో వుంటే? మా కూతుళ్ళు తమిళ, కన్నడ, మలయాళ చిత్రాలలో కూడా నటిస్తున్నారు. అందేక, ఆ నిర్మాతలే స్వయంగా మా స్టూడియోలో షూటింగ్‌లు జరుపుకో గలరు" అందట ఆ తారల తల్లి.

పెళ్లకూరు అమరేంద్రరెడ్డి చిత్రం 'చిలిపి దంపతులు'

హరితచిత్ర మూవీస్ 'చిలిపిదంపతులు' చిత్రం త్వరలో విడుదలవుతుంది ఇందులో చంద్రమోహన్, సూత్రీ ప్రసాద్, వేలు, పూర్ణిమ, వీరభద్రరావు, రావి కొండలరావు, వై. విజయ, నిర్మల కృష్ణవేణి, విజయనాథ్ నటించారు. నిర్వహణ: ఎల్లారెడ్డి జగన్మోహనరెడ్డి పర్యవేక్షణ: వి. రామసుబ్బారెడ్డి సహ నిర్మాత: వెంకటహరీష్, నిర్మాత: పెళ్ళకూరు అమరేంద్రరెడ్డి. స్క్రీన్‌ప్లే దర్శకత్వం: రేలంగి నరసింహారావు. ఒక చిన్న అపోహకారణంగా విడిపోయిన భార్యాభర్తలను వారిపిల్లలు ఎలా కలిపారన్నది ఇందలి ప్రధాన ఇతివృత్తం

నీళ్ళకోసం అదనపుఖర్చు

మూలిగేనక్కమీద తాటికాయ పడ్డట్లు, మద్రాసులో మంచినీటి ఎద్దడి నిర్మాత

-గొరవ 10వ పేజీలో

రైసుమిల్లు లీజుకు

మాదరాజుగూడూరులో (రా అండ్ బాయిల్డ్) రైసుమిల్లు లీజుకు ఇవ్వబడును.
మరియు
1978 మోడల్ ఫియట్ కారు బెస్ట్ కండిషన్‌లో అమ్మబడును.
ఏ. శ్రీనివాసులురెడ్డి
4/24 పోస్టల్ కాలని, దర్గామిట్ట,
నెల్లూరు - 524 004

నెల్లూరు 4వ అ. ము. కోర్టులో
O. S. No. 668/86

టొబాకో బోర్డు, ఇండియా, గుంటూరు రిప్రెజెంటెడ్ బై ఇట్స్ సెక్రటరీ - వాది
వర్సెస్ రామకోటారెడ్డి వగైరాలు - ప్రతివాదులు

3) డి వి. రమణయ్య అనువారికి-

ఈ నంబరున వాది మీ పై దావా చేసి వున్నందున మీరుగల ఆక్షేపణలను 6-5-87 తేది ఉదయం 10 గంటలకు పై కోర్టుకు హాజరై తెలుపుకొనేది. లేని యెడల మీ పరోక్షమున డిక్రీచేయుదురని తెలుపడమైనది.

- జె. సి. యస్. అపర్ణావార్
వాది తరపు అడ్వకేటు

కోవూరు ప్రి డి ము, కోర్టులో
O. S. No. 114 of 87

1 కొమ్మిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి
2 కొమ్మిరెడ్డి అనూరాధ
3 కొమ్మిరెడ్డి మహేంద్ర

2, 3, వాదులు మైనర్లయి నందున వారి తరపున తండ్రి/గార్డియన్ మొదటి వాది) - వాదులు

పై దావాలో మొదటివాది భార్య 2, 3 వాదుల తల్లి అయిన లేటు కొమ్మిరెడ్డి జయప్రదమ్మకు వారసులుగా డిక్లేరు చేయమని వాదులు వేసిన దావా 10-6-87 తేది వాయిదా వేసియున్నది. సదరు విషయంలో ఎవరికైనా అభ్యంతరములున్నచో పై తేది ఉ. 10-30 గం.కు కోర్టుకు హాజరై ఖుద్దునగాని, వకీలుద్వారాగాని తెలుపుకొనవలసినది.

- ఆర్. నిరంజన్,
వాదుల తరపు అడ్వకేటు.

పినాకినీతీరం

(4వ పేజీ తరువాయి)

అగం చేశారు రాజమోహన్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని జనార్దనరెడ్డి వ్యతిరేకించాడని అకవినిపించ దుష్ప్రచారం చేశారు. జి. ప్ర. క. అభ్యర్థి నిర్ణయానికి వెంగళరావు గారు పి సి సి ఆఫీసులో కొలువు తీరినపుడు రాజమోహన్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని సమర్థించింది మా జనార్దనరెడ్డి చెప్పిన కారణాలు రెండు: ఒకటి- ఆయన ప్రస్తుతం శాసనసభ్యుడుగా వున్నారు; ఆయన్ను జిల్లాపరిషత్తుకు పంపడమంటే ఉపఎన్నిక సమస్య తెచ్చిపెట్టుకోవడమే అవుతుంది. రెండు- జిల్లా పరిషత్తు ఛైర్మన్ పదవి అంటే ఎక్కువగా నెల్లూరులో వుండి నెలగబెట్టవలసిన ఉద్యోగం. దూరాభారాన కాంట్రాక్టులు చేసుకునే రాజమోహన్‌రెడ్డికి అటువంటి జి. ప్ర. ప. ఛ ర వి పరిపడుతుందా? రాజమోహనరెడ్డిగారు ఆంధ్ర మాన్యంలో కాంట్రాక్టులు చేయదలచుకున్నారనేది తెలిసినదే. ఆయన ఢిల్లీలో మకాం పెట్టబోతున్నారని విన్నప్పుడు జనార్దనరెడ్డి ఎత్తిచూపిన రెండు కారణాలు వ్యతిరేకతను సూచిస్తాయా? అపేక్షనీయ మవుతాయా? చెప్పండి!

అనుకున్నదొకటి-

అనుకున్నదొకటి అయినదొకటి అంటుంటారే ఆ విధంగా అయినట్లుంది మొన్న 26 తేది జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పిలిచిన కాంగ్రెస్ మండలాధిపతుల సమావేశం!

జిల్లా ప్రజాపరిషత్తుకు ఓడిపోయిన జె. కె. రెడ్డి దాదాపు నెలరోజులనాడే కాంగ్రెస్ మండలాధిపతులను పిలిచి విందు చేసి ఆత్మీయతను ప్రదర్శిస్తే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడికి ఇప్పటివరకు తీరికదొరకలేదు వారితో ఇష్టాగోష్ఠి సమావేశం జరపడానికి! దానికి తగినట్లే జరిగిందని చెప్పారు. ఆ సమావేశానికి హాజరగు మందిలో పన్నెండుమంది వస్తే, ఈ సమావేశానికి ఆకేరాలా ఏడుమంది మాత్రం వచ్చారట- అందరూ వస్తారని, ఆహ్వానించిన ఎం. ఎల్. ఎ. లందరూ పాల్గొంటారని గొప్పగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటుచేయబడిందట; కాని తుస్సుమన్నట్టుంది. మండలాధిపతులకు, నెల్లూరు కాంగ్రెస్ కౌన్సిలర్లకు తనయింట భోజనంపెట్టి సాగనంపారట శ్రీ సుబ్బారెడ్డి. కావలి సభ్యులలో రాజమోహనరెడ్డి, వలహోదారు హోదాలో కాకోలు సంజీవరెడ్డి హాజరయ్యారట.

అసలు ఈ సమావేశాన్ని పిలిచిన ఉద్దేశ్యం జిల్లా ప్రజాపరిషత్తు కాంగ్రెస్ పార్టీ నాయక, ఉపనాయక ఎన్నిక నిర్వహించడమట. అంటే మొన్న జె కె రెడ్డి విందులో మాటలసందర్భంలో ఎం. వి. నారాయణరెడ్డి నాయకుడుగా, చదలవాడ కృష్ణమూర్తి ఉపనాయకుడుగా వుంటే బాగుంటుందనుకున్నారట దాన్ని తల్లక్రిందులు చేయడానికి ఉద్దేశించిందట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని సమావేశం. నాయకుడుగా నారాయణరెడ్డిని కాకుండా ఇంకెవరో 'భక్తిణా'మూర్తిని పెట్టాలనేది వారి సంకల్పమన్నారు. పాపం సభ్యులు తోసిరాజా సంకల్పం నెరవేరడానికి! పోటీ తత్వం రాకుంటే సరేగాని, పరిస్థితి పోటీ వరకు వస్తే హాజరగు మందిలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడికిగాని, ఆయన వర్గానికి గాని ఎంతమంది మిగులుతారు? ఒక పాతి లెక్కచూడండి!

సుబ్బారెడ్డిగారూ! మీరు ఇంకా పొరపాటు చేస్తున్నారు; తప్పనిసరి సమమన్నారు; మిమ్మల్ని నమ్ముతున్న అభ్యర్థిత్వానికి మద్దతు ... గుంటూరులో తోసి పరదు పడవేసెట్టరు; స్వతంత్రంగా ఆలోచించు; వాస్తవ జగత్తులో విహరించు; ప్రమాదికంగా వ్యవహరించు; దేశీయులా రాజకీయ పతనాన్ని పరిపూర్తి చేసుకోకు! మంచి మనసుతోనే మీరలా కూడా ఈ సలహా ఇస్తున్నాను.

మండలాల ఓట్లు

(4వ పేజీ తరువాయి)

హసనాపురం	384	284
చిరమన	235	162
,,	219	167
ఎ. ఎస్. పేట	320	244
,,	333	236
,,	257	212
పాముగోడు	534	83
అనుమసముద్రం	385	124
,,	385	155
తెల్లపాడు	155	100
ఉప్పరపాడు	270	103
కె. కొండూరు	290	131

సినిమా

(9వ పేజీ తరువాయి)

లకు అదనపు ఖర్చు అయింది. ఇటీవల ఒక చిన్నకొలనులో జలకమాడుతున్నట్లు నాయికను చూపించడానికి ఓ నిర్మాత నానాయాతనలు పడ్డాడు. ఆ కొలనులో నీరు లేకపోవడంవల్ల రెండుమూడు లారీలతో నీళ్లు తెప్పించాడు. దానికి వెయ్యి రూపాయలకుపైగా ఖర్చయింది. ఇంతకీ, ఆ పాట ఆచిత్రంలో రెండు నిముషాలు కూడా వుండదట. హీరోయిన్ అలా జలకమాడినట్లు చూపిస్తేనే, ఆమె అంగాలు స్పష్టంగా కనిపిస్తాయని డైరెక్టర్ అభిప్రాయం. కాని, ఆ కాసేపు నీళ్ళలో వున్నందుకే తనకు జలుబు పట్టిందని ఆ హీరోయిన్ మర్నాడు షూటింగ్ ఎగ్గొట్టేసింది. నిర్మాత నెత్తిబాదుకున్నాడు. ఎంతబాదుకుంటేఏమి! మళ్ళీ ఆమె దయదలచి, ఆ ఒక్కరోజు కాల్ షీట్ ఎప్పుడిస్తుందో ఆ భగవంతునికే ఎరుక. నిర్మాతలు అనుభవిస్తున్న బాధలు, ఎదుర్కొంటున్న సమస్యలు అంతాఇంతా కాదు. ఒకవంక విద్యుత్తుకోతలు ఎంతలు; మరోవంక మంచినీటికి కటకట. షూటింగులలో పాల్గొనేవారికి కూల్ డ్రింకులు తెప్పించి యిస్తేగాని, పనులు సాఫీగా జరగడంలేదు. ఇటీవల ఒక హీరోయిన్ ఒకేరోజు ఆరు ఆపిల్ జ్యూస్ సీసాలు తెప్పించుకుని తాగిందట. నిర్మాత ఏడుస్తూ డబ్బు చెల్లించాడు ★

గ్రంథ సమీక్ష

(4 వ పేజీ తరువాత)

నగుచు నిరుపమ సాహిత్యాన్ని కోరిందర దానికి అర్థిరాను ఇవ్వగలిగిందా? అయిన "నిరతిన నిష్కామ నిత్య జ్ఞానాత్మనై నిత్యుడో" యిందని అయిన చరము నిష్ఠా గోష్ఠిగాన తపోగ్రాగ్నిలో "అంబునిధి దర్పణం బెల్ల పమునిపోయాయని. కపిల సంకర, శంకరాదులు ఆకశలో పుట్టిన మహనీయులని అయిన తపోరిక్ష పరంబరకి నియమితమైన రక్ష" అనీ అతడు శివుడు, సిద్ధయోగి, అని....

"అస్తికుండా వాస్తవ దైవంబు నాస్తి కులకు దైవ వాస్తవము" అని; "స్వార్థ మూడు సాధువులనూతో సంహరించ" "ఆవతరించిన పరమ క్రియాత్మ" యని బాలయోగి బ్రహ్మత్వాన్ని ధీమన్నగారు అక్షరబద్ధంచేసి మనకు సాహిత్యభిక్ష చేశారు ఈ కావ్యంలో.

తపస్సిద్ధి పొందదానికి కులమత వర్ణ విచక్షణ లేకుండా ఎవరైనా అర్హులే అను యదార్థ తత్వానికి, మన భారతీయ సంస్కృతికి బాలయోగి జీవితమే మనకు ఆదర్శము, నిదర్శనము.

భారతీయ సంస్కృతిపట్ల కవికి ఎన లేని అర-భిమానాలు కనుకనే.

"మనుజుడు భూమిపై శ్రద్ధన
మందినవారిగ నీతి ధర్మన
ర్తనముల నేర్పినట్టిదిగా
మనసంస్కృతి, ఈ యుగాన కళ్
మునక పునః ప్రతిష్ఠితముగావలె,
నీవలె యోగసిద్ధులౌ
మునులొదవినవేళ, భరత
పుణ్యమునంబనెళా భవత్కృపచేగా"

అంటూ తనహృదయాన్ని వెల్లడిస్తారు.

"అన్యులేక దరిజనులతైన వ్యామందు
బ్రహ్మవిద్యలేక బ్రాహ్మణయ్య
భారతీయమైన పరమసంస్కృతికెల్ల
జనకులయ్యె. ప్రగతిశరణుడయ్యె"

అంటూ జన్మచేతగాక జ్ఞానం చేతనే బ్రాహ్మణత్వం సిద్ధిస్తుందన్న పరమ సత్యాన్ని చాటుతున్నారు. పూర్వయోగి ఆహారపానీయాదులపసరములేకనే జీవించ గలదన్న సాగసిద్ధాంతానికి వ్యాఖ్యాన ప్రాయంగా నిల్చు ఈ క్రింది పంక్తులు గమనింపుడు

"మన్ను మండియోగారు మిన్ను నుండి యుడు లభించునన్న మం

పూర్వయోగిశేఖరు
బ్రాహ్మణామృత తాను విశ్వశిరవారె
మింటిదుక్కలె అన పుచుకుర తాను"

ఒకనాటి కులసంబావితమైన మనవైదిక సంస్కృతి వైభవం అంతా మాసిపోయిం దంటూ తన హృదయావేదనను ఎట్లా వెల్ల డిస్తున్నారో చూడుడు.

"ఉమ్మడి పొయ్యిపై వివిధహోమలు
వండులుచేసి, నిత్యహ
వ్యమ్ములు వేల్చిపెట్టి, నను
హవ్యన అందరు ఆరగింపగా
ఆమ్మని పలెకెత్తినవి ఆళల
నిండుగ జ్ఞాన దీపికల్
వమ్మయిపోయె నాటి నిల
వమ్ములు నేటి కుల వ్యవస్థలో

ఇట్టి శరమయోగి మరణిస్తే దానిని గూర్చి పట్టించుకున్నవారొక్కరు కన పడరు. తాను హరిజనుడైనందువలననే ఇట్టావంచనవించియుంటుందన్న సందేహం కవికి కలిగింది. అందుకే-

"తల్పుగలవారొ, ఐప్పులుగలవారొ
దనిన, ఏదో కొంపమునిగినట్లు
దొరలు పత్రికలకు

దుఃఖాలు ప్రకటింత్రు
నోరుదెరచినారె సువుగతింప?"

అంటూ ప్రశ్నిస్తున్నారు.

బాలయోగి హత్యకావింపబడ్డాడన్న విషయముపై "ఈ మహర్షసేదభూమి లోన" ద ర్యాప్తు న కు చర్యతీసుకొన్న "జననాయకుడే" కరవై నాడని,

కనీసము "జాతిపితాధికుడు" లైనా "సానుభూతి" కూడ ప్రకటించలేదని

"పరమయోగులయెడకూడ భరతదృష్టి
కులముతోడుల్చి. చెరుకంపు కొట్టినేదు"

అని కవి వెల్లడిచిన తన నిర్వేదనను వెల్లడిస్తారు.

ఆయన హత్యోదంతానికి, అప్పు డప్పుడే జరిగిన కారంచేడు హరిజన మారణహోమానికి సంబంధమున్నదేమో అన్న అనుమానం కలిగింది కవికి. ఆ విషయాన్నే

"కారంచేడు దురంతహత్య లోక
వంకల ప్రేల, బాధాకులం
బై రోదించుచు లోకమెల్ల
కరుణావృగ్రోగ్రమైకూల, నీ
వారోజే కనుమూసినావట;
రహస్యంబేమొ! ఈ రెంటికే
ధారీపూ హావు కొమ్ము లా?
కులపుకు ళ్లింత దుర్గతమా?"

-అంటూ నిలదీసి అడుగుతున్నారు.

కుల దురహంకారం నశించాలన్నదే వారి ధ్యేయం అందుకే

"మాలలమేము, విప్లవ కుమా
రుల మేము, స్వతంత్రభారత
జ్వాలల మేము, ఒర్పుకొన
జాలమికా కుల భేదముల్
నేలమగొల్పు రైతులు, మనీ
మజా, కార్మికులెల్ల రొక్కచి
క్కులగలెందు! రండు జన
దీక్షను నిల్పర మెల్లదిక్కులన్"

"కులమతవర్గ వర్గముల కుంచె
లలో విషముంచి మానవో
జ్జ్వల ప్రగతి పనంతములపై
వెదజిమ్మిన వాడు నమ్మ్లాన్
వెలగెడమింక; నైజ సహజీవ
నముల్ పునరుద్ధరించి తో
టజ వెలయింత మిక్కర జటల్
విరియగా, కుతియగా శ్రియమ్మధల్"

అంటూ ఎలుగెత్తి చాటుతున్నారు.

భాషలో, భావనలో, పద్ధతిలో, కథా కథనంలో, శిల్పంలో, శైలిలో నవ్యత స్పష్టంగా కలిగి జాతికి మహోపకారిగాని సృష్టించిన ఈ మహాకావ్యాన్ని ఆదరించడం అందరి కర్తవ్యం. ఆంధ్ర జనబాహుళ్యానికి యిది చేరాలని ఆశిస్తున్నాను. ★

కృష్ణయ్యర్

(4వ పేజీ తరువాత)

దీక్షతో కృషిచేయాలి అన్నారు శ్రీ కృష్ణ అయ్యర్.

పోలీసు ఎన్‌కౌంటర్లు లాకప్‌చావులు మానభంగాలు జైళ్ళలో అత్యాచారాలు వంటివి నాగరికతకే మచ్చ అంటూ ఆయన, పోలీసు కస్టడీలో మానవ ప్రాణా నికి రక్షణ కల్పించడం ప్రభుత్వాల కనీస ధర్మమని, లాకప్‌లో ఖైదీ పట్ల పోలీసులు అనాగరికంగా ప్రవర్తిస్తే హైకోర్టులు విచారణ, వాదోపవాదాలు లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

మానవుని ప్రాథమిక హక్కులు, వ్యక్తి స్వాతంత్ర్యం హరించివేస్తున్న శక్తులు ఎదురించలేని నిర్వీర్య స్థితిలో మనమిక్కడెందుకున్నట్లు? దురదృష్ట వశాత్తు హైకోర్టులు ఈ విషయంలో చొరవ చూపించలేకపోతున్నాయి. నిజా నికి ఇటువంటి కేసులు హైకోర్టులకు పోలనిలేదు; జిల్లాజడ్జీలు చీఫ్ జుడిషి యల్ మేజిస్ట్రేట్‌ల స్థాయిలోనే చర్య తీసుకోవచ్చు. లాకప్‌లను చెకదానికి, జైళ్ళలో అత్యాచారాలను నివారించ దానికి జిల్లాజడ్జీలకూ అధికారం వుంది. న్యాయవాదులు, న్యాయమూర్తులు ప్రజా స్వామ్యయుతంగా తమకు సంక్రమించిన అధికారాలను ప్రదర్శించి ప్రజలకు సాంఘిక న్యాయం సమకూర్చవలసిన సమయం ఆసన్నమైంది" అన్నారాయన.

సుప్రీం కోర్టులో ఒక్కొక్క న్యాయ వాది ఒక్కొక్క కేసుకు 25 నుంచి 50 వేల వరకు ఫీజు తీసుకుంటున్నారు. 80 కోట్ల జనాభాలో సగం జనం తిండికి లేని దుర్గతిలోవున్న దేశంలో లాయర్ల ఫీజులింత పెరగడం జాతీయతాభావం తిరగబడడమే! లాయర్లు కనీసం ఒకటి రెండు కేసులైనా పేదలకోసం ఉచితంగా చేపట్టాలని సూచిస్తూ కోరారాయన.

ఆంధ్రప్రదేశ్ లాకప్ చావులు, ఎన్ కౌంటర్ మరణాలలో ప్రసిద్ధికెక్కు తుంటే, తమిళ్లులను జైళ్ళలో క్రూర పరిస్థితులకు ఖ్యాతి పొందుతూందని విమర్శించారు.

ఈ సమావేశానికి జిల్లా జడ్జి శ్రీ శివ సాంబమూర్తి అధ్యక్షించారు. శ్రీ మద్దాలి మల్లికార్జునరావు సంగీయు శ్రీ పి. వి. నరసింహారావు చిత్రపటావిష్కరణ చేశారు.

ఈ విజాది బార్ విందుకు సభకు 'హోస్టు' శ్రీ వి అనంతరామయ్య. అందు వల్లే స్వాగత వచనాలు ఆయనే పల్కారు. ★

పల్లిపాడు గ్రామపంచాయితీ

టెండరు నోటీసు

1987-88 సం॥కు ఇందుమూలంగా మండలం పల్లిపాడు గ్రామపంచాయితీకి కావలసిన వీధిలైట్లకు బల్బులు హోల్డర్లు వగైరా మరియు గొట్టపులారీలకు సంబంధించిన విడిభాగములు సప్లై వారీ పద్ధతిని చేయుటకు 11-5-87 తేది ఉద యం 11 గం॥ల వరకు టి. డర్లు తీసు కొనబడును టెండరు ధరావత్తు రు. 25/-. ఆదేరోజు 12 గంటలకు టెండరుదార్ల సమక్షములో పరిశీలించబడును మిగతా వివరాలు ఆఫీసు పనివేళల తెలుసుకో వచ్చును.

-పేదాచలం సర్పంచ్

కావలి సబ్ జడ్జి కోర్టులో
O. S.No. 4 of 86

స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాద్, గవ ర్నర్‌పేట బ్రాంచి విజయవాడ-2 రిప్రజెంటెడ్‌బై బ్రాంచి మేనేజరు -వాది

1. గోగినేని జయజయరావు
2. నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు
-ప్రతివాదులు

(డి1) గోగినేని జయజయరావు S/o. వెంకట్రామయ్య, ప్రొ: శ్రీ ట్రేడింగ్ కార్పొరేషన్ హిందువు వయస్సు 33, డి నం. 16/334, భద్రయ్యనగర్, పటమట విజయవాడ-7 అనువారికి

ఈ సెంబరు వాది మీ వయిన రు. 29 533-05 పైసలు దావా పరి హారం రాబట్టుకొనుటకు మీమీద దావా చేసి యున్నందుకు దావాలో 1వ ప్రతి వాదియైన మీకు నోటీసు నిమిత్తం 2-6-87 తేదికి వాయిదా వేయబడినది. ఆరోజున ఉ. 10 గం॥కు పై కోర్టులో హాజరై మీ సంగతి ఆక్షేపణలు తెలుపుకో వలసినది లేనియెడల మీ పరోక్షము దు తీర్మానించబడును.

-యం. ఈశ్వర ప్రసాద్,
వాది తరపు అడ్వకేటు.

నెల్లూరు జిల్లా జడ్జి కోర్టులో
E P. No. 56 of 85
O. S. No. 67 of 75

రేవతి. చంద్రశేఖరరావు వగైరాలు-
మైనర్లయినందున Next friend తల్లి
వద్ధ భాగలక్ష్మి డి. హో.
రేవల వెంకటలక్ష్మమ్మ -జె డి.

ఈ సెంబరున జె డి వారి ఈ వ పెద్దూలు దారా స్థిరాస్తి పైకోర్టువారి యొక్క 1-6-87 ఉదయం 10 గం॥ లకు బహిరంగ వేలం వేయుదురు పాట దారులు హాజరై పాటపెట్టుకొనవచ్చును.

పెద్దూలు: 1. నెల్లూరు డి. ఆర్. ఐలాకా నెల్లూరు నగర్ లో చేరిన దర్గామిట్ట మిట కరీంలనీలో స. ఎ యస్. నం. 588 683 అంకములో సమిష్టి 1/6 భాగం మునగా 11 అంకణము స్థలం.

డి. హో క్రయం రు. 5500/-
అమినా క్రయం రు. 8800/-

1. నెల్లూరు డి. ఆర్. నగర్ లో చేరిన పురిటి గ్రామంలో సర్వే నం. 611 లో య 0-81½ టు నాగాటి భూమికి హద్దు: తూ) రే లి నాగ రాజమ్మ భూమి ద) 1వ ప్రతివాది భూమి ప) ఉ) సాగుదల కాలువ.

డి. హో క్రయం 3000/-
అమినా క్రయం 4075/-

-జె. సి. యస్. ఆనంద్‌రాజ్,
-జె. మునసిద్దరెడ్డి
డి. హో. తరపు అడ్వకేట్లు



అన్న ఆదరణతో-
ప్రజాబలంతో

నెల్లూరు జిల్లా ప్రజాపరిషత్ ఎన్నికలలో
అఖండవిజయం పొందిన తెలుగుదేశం అభ్యర్థి,
వివాదరహితుడు, విద్యాధికుడు

శ్రీ డేగా నారసింహారెడ్డి

మే 2 తేది ఉ॥ 8-30 గం॥కు జిల్లా ప్రజాపరిషత్
ఛైర్మెన్‌గా ప్రజల సమక్షములో ప్రమాణ స్వీకారం
చేయనున్న శుభసందర్భంలో

మా శుభాకాంక్షలు

ప్రకృతి వైపరీత్యాలతో అణగారిపోతున్న
గ్రామీణ ఆర్థికరంగం, అభివృద్ధి అన్నపదమే
తెలియని మన పట్టణ పారిశ్రామిక రంగం,
బడులులేని ఊళ్లు, భవనాలు లేని బడులు,
దారి డొంకలులేని పల్లెటూళ్లు, త్రాగునీటి సమస్య,
చిన్నాభిన్నంగా వున్న నీటిపారుదల వ్యవస్థ వంటి
అసంఖ్యాకమైన సమస్యల పరిష్కారానికి
నెల్లూరు జిల్లా సర్వతోముఖాభివృద్ధికి
రాజకీయాతీతంగా కృషి సల్పాలని ఆకాంక్షిస్తున్నాము.

*

గుండ్రా జనార్దనరెడ్డి B. Sc., B.E.
బెజవాడ వెంకట్రామరెడ్డి M. B. A.

Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, Nellore-524001; Editor: N. Dolendra Prasad